క్లుప్తంగా

సైనికుల జీవితాలు యువతకు స్ఫూర్తిదాయకం

● మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు


ఏసేబు దంపతులను సన్మానిస్తున్న మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు

తర్లుపాడు: సైనికుల జీవితాలు నేటి తరం యువతకు స్ఫూర్తిదాయకమని మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు పేర్కొన్నారు. ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ ఉద్యోగి మురికిపూడి ఏసేబు పదవీ విరమణ సందర్భంగా గురువారం మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు సన్మానించారు. దేశం కోసం 30 ఏళ్ల కుటుంబాన్ని వదిలి సేవ చేయడం గొప్పవిషయమన్నారు. విశ్రాంత జీవితం కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎంపీపీ భూలక్ష్మి రామసుబ్బారెడ్డి, మార్కాపురం మాజీ ఎంపీపీ చెంచిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మురారి వెంకటేశ్వర్లు, స్థానిక సర్పంచ్ గంటా వెంకటరెడ్డి, పత్తి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వెలుగొండ నిర్వాసితులకు పరిహారం చెల్లించాలి


పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న సీపీఎం నాయకులు

మార్కాపురం: వెలుగొండ నిర్వాసితులకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని రెడ్డి మహిళా కళాశాలలో సీపీఎం జిల్లా శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పూర్తయిన మొదటి సొరంగం ద్వారా వెంటనే 10 టీఎంసీల నీరు విడుదల చేయాలని, వందల టీఎంసీల కృష్ణా నీరు సముద్రంపాలు కాకుండా నివారించాలని కోరారు. పశ్చిమ ప్రకాశంతోపాటు జిల్లా మొత్తం వర్షాభావంతో కరువు తాండవిస్తోందన్నారు. పంటల సాగు 30 శాతానికి మించి లేదన్నారు. పార్టీ నాయకులు గుమ్మా బాలనాగయ్య, అడివయ్య, దగ్గుబాటి సోమయ్య, డీకేఎం రఫీ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు

నేడు త్రిలోక పుణ్యక్షేత్రంలో వరలక్ష్మి వ్రత పూజలు

బేస్తవారిపేట: స్థానిక దరగ కొండపై త్రిలోక పుణ్యక్షేత్రంలో సామూహిక వరలక్ష్మి వ్రత పూజలు శుక్రవారం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ కర్నాటి గిరిష్‌రెడ్డి తెలిపారు. ఉదయం 9 గంటలకు వరలక్ష్మీవ్రతం, 108 కళశాలతో కుంకుమార్చన పూజలు జరుగుతాయన్నారు. పూజల్లో పాల్గొనే భక్తులు పూజా సామగ్రి తెచ్చుకోవాలని కోరారు.

ఏపీజీబీలో స్వాతంత్య్ర వేడుకలు

మార్కాపురం: మార్కాపురంలోని ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు ప్రాంతీయ కార్యాలయంలో 78వ స్వాతంత్య్ర దిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. సీనియర్ మేనేజర్లు సంతోషసాయి, భువనేశ్వర్, ఇతర మేనేజర్లు పాల్గొన్నారు. రీజినల్ మేనేజర్ రఘురాం మాట్లాడుతూ స్వాతంత్య్రం కోసం ఎందరో మహానుభావులు తమ ప్రాణాలు సైతం పణంగా పెట్టి స్వాతంత్య్రాన్ని తీసుకొచ్చారని, వారి అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాల్సిన అవసరం ఉందన్నారు. సంబరాల్లో భాగంగా నిర్వహించిన పలు పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు

కేజీబీవీ ఆకస్మిక తనిఖీ

దర్శి: నగర పంచాయతీ పరిధిలోని దర్శి సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఇన్‌చార్జ్ సీనియర్ సివిల్ జడ్జి దేవేందర్‌రెడ్డి కస్తూరిబా గాంధీ గురుకుల వసతి గృహాన్ని గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థుల వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులు వాడుతున్న బాత్‌రూమ్‌లు పరిశుభ్రతను స్వయంగా వెళ్లి పరిశీలించారు. వంట గదులు పరిశీలించి వంట చేసే ప్రాంతంలో పరిశుభ్రత, వాడుతున్న కూరగాయలు నాణ్యత, కోడిగుడ్లు, బియ్యం నాణ్యత, డార్మెంటరీ, క్లాస్‌రూమ్‌లు పరిశీలించారు. సిబ్బందితో మాట్లాడి విద్యార్థుల పట్ల నడుచుకోవాల్సిన తీరుపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థినులతో మాట్లాడుతూ పేద విద్యార్థుల విద్యకు పేదరికం అడ్డుకాకూడదని, ప్రతి నివాసంలో ఆడపిల్లలు కూడా విద్యను అభ్యసించాలనే ముఖ్య ఉద్దేశంతో కేజీబీవీ పాఠశాలలు స్థాపించారన్నారు. అందరూ చక్కగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. దాతలు అందజేసిన ప్లేట్లు, గ్లాసులు, ఇన్వర్టర్, బాక్సులు న్యాయమూర్తి చేతుల మీదుగా విద్యార్థినులకు అందజేశారు. సౌకర్యాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రిన్సిపాల్ అరుణ పాల్గొన్నారు.

వృద్ధాశ్రమానికి వితరణ

కురిచేడు: మండలంలోని పడమరవీరాయపాలెం కరుణా వృద్ధాశ్రమంలోని వృద్ధుల పోషణ కోసం దర్శికి చెందిన దాతలు గురువారం బియ్యం, నిత్యావసరాలు అందజేశారు. దారెడ్డి తిరుపతమ్మ, కర్ణ రమాదేవి, భూదేవి, వేమిరెడ్డి కల్పనరెడ్డిలు కాశీ క్షేత్రం వెళ్లి వచ్చిన సందర్భంగా, శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని వృద్ధులకు 50 కిలోల బియ్యం, రూ.3500 విలువైన నిత్యావసరాలు అందజేసినట్లు ఆశ్రమ నిర్వాహకుడు మోతుకూరి కాశయ్య తెలిపారు.


స్వాతంత్య్ర సమరయోధులకు నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్


గిద్దలూరు: వైఎస్సార్ సీపీ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న కేపీ నాగార్జునరెడ్డి


మార్కాపురం కోర్టులో జెండా ఎగురవేస్తున్న జిల్లా ఆరో అదనపు న్యాయమూర్తి శుభవాణి


బేస్తవారిపేట: జెండా ఆవిష్కరిస్తున్న ఇన్‌చార్జి తహసీల్దార్ షేక్ పర్వీన్


రాచర్ల: జాతీయ జెండా ఎగర వేస్తున్న ఎంపీపీ ఖాశింబీ


రాచర్ల: స్పందన స్కూల్ బాలికలు


కొమరోలు: జెండా వందనం చేస్తున్న ఎంపీపీ కామూరి అమూల్య



కొమరోలు: దేశనాయకుల వేషధారణలో అలరిస్తున్న చిన్నారులు


కొనకనమిట్ల తహసీల్దార్ కార్యాలయంలో..


కంభం పోలీసుస్టేషన్‌లో జెండావందనం చేస్తున్న ఎస్సై పులి రాజేష్


గిద్దలూరు: తహసీల్దార్ కార్యాలయం ఎదుట జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి


ఎంపీడీఓ కార్యాలయంలో జెండా ఆవిష్కరణలో ఎంపీపీ లక్ష్మీదేవి, జెడ్పీటీసీ బాపన్‌రెడ్డి, పక్కన డీఎల్‌డీఓ, ఎంపీడీఓ


కొనకనమిట్లలో జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ..


కొనకనమిట్ల పోలీస్ స్టేషన్‌లో..

మదినిండా మువ్వన్నెల జెండా

స్వాతంత్య్ర వేడుకలు గురువారం ఊరూవాడా సంబరంగా సాగాయి. బ్రిటిష్ వలస పాలకుల చెర నుంచి దేశం స్వేచ్ఛా వాయువులు పీల్చుకుని 77 ఏళ్లు పూర్తయిన శుభ సందర్భాన్ని పురస్కరించుకుని మువ్వన్నెల జెండాలను సగర్వంగా ఎగరేసి వందనం సమర్పణ చేశారు. మార్కాపురం, గిద్దలూరు నియోజకవర్గాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, అన్ని పాఠశాలల్లో పంద్రాగస్టు వేడుకలను పండగలా నిర్వహించారు. పాఠశాలల్లో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహూతులను ఆకట్టుకున్నాయి.


మార్కాపురం వైఎస్సార్ సీపీ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న అన్నా రాంబాబు


తన కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న సబ్‌కలెక్టర్ రాహుల్‌మీనా

- ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో రెపరెపలాడిన తిరంగా
- స్వాతంత్య్ర సమరయోధుల పోరాటాన్ని కొనియాడిన వక్తలు
- పాఠశాలల్లో విద్యార్థులకు బహుమతులు అందజేత

మార్కాపురం: స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ రాహుల్‌మీనా, డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ బాలసుందరరావు, జిల్లా కోర్టులో జిల్లా ఆరో అదనపు న్యాయమూర్తి శుభవాణి జాతీయ జెండా ఆవిష్కరించారు. డాక్టర్ సామ్యేల్ జార్జి ఇంజినీరింగ్ కళాశాలలో మాజీ మంత్రి సురేష్ జెండా ఎగరేసి, ఎన్‌సీసీ క్యాడెట్ల గౌరవ వందనం స్వీకరించారు. కళాశాల కార్యదర్శి ఆదిమూలపు విశాల్, ప్రిన్సిపాల్ డాక్టర్ రాజబాబు, అకడమిక్ డీన్ డాక్టర్ మస్తానయ్య, ఎన్ఎస్ఎస్ పీఓ సురేష్‌కుమార్ పాల్గొన్నారు.

☛ మార్కాపురం వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు తిరంగాను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ గాంధీ, సుభాష్ చంద్రబోస్, చంద్రశేఖర్ ఆజాద్ తదితర మహనీయుల త్యాగాలను మర్చిపోవద్దని వారి అడుగుజాడల్లో నడవాలని అన్నారు. పట్టణంలోని గాంధీపార్కులో నిర్వహించిన వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణ, వైస్ చైర్మన్ ఇస్మాయిల్, వైస్ చైర్మన్ 2 అంజమ్మ శ్రీనివాసులు, కౌన్సిలర్లు, పార్టీ నేతలు పాల్గొన్నారు.

☛ జార్జ్ ఇంజినీరింగ్ కళాశాలలో డైరెక్టర్ విశాల్, వీహెచ్‌ఆర్ కళాశాలలో వెన్నా హనుమారెడ్డి, కిట్స్ కాలేజీలో కరస్పాండెంట్ అన్నా కృష్ణ చైతన్య, ఏ1 గ్లోబల్ కళాశాలలో చైర్మన్ డాక్టర్ షంషేర్ ఆలీబేగ్, కమలా కళాశాలలో కరస్పాండెంట్ పవన్‌కుమార్, వాసవీ విద్యానికేతన్‌లో డైరెక్టర్ రంగయ్య, వికాస్ విద్యానికేతన్‌లో కరస్పాండెంట్ శ్రీనివాస్, ఎస్ఎస్ అగ్రి, హార్టికల్చర్, లా కాలేజీలో కరస్పాండెంట్ నాదెళ్ల చంద్రమౌళి, ఆకాశవాణి కేంద్రంలో డిప్యూటీ డైరెక్టర్ సుభాష్, ప్రోగ్రామ్ హెడ్ పి.ప్రశాంత్ కిరణ్, జీజీహెచ్‌లో మెడికల్ సూపరింటెండెంట్ పి.సావిత్రి జెండా ఎగురవేశారు.

కొనకనమిట్ల: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మోరబోయిన మురళీకృష్ణయాదవ్, జెడ్పీటీసీ అక్కిదాసరి ఏడుకొండలు, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ సురేష్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై మాధవరావు, ప్రభుత్వ వైద్యశాలలో వైద్యులు బాలయ్య, పృథ్వీరాజ్ జెండా ఎగరవేశారు.

పొదిలి/పొదిలి రూరల్: స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ ఎంవీ కృష్ణారెడ్డి, పోలీస్ స్టేషన్‌లో సీఐ మల్లికార్జునరావు, నగర పంచాయతీ కార్యాలయంలో కమిషనర్ చంద్రశేఖరరెడ్డి, ఎస్సై జి.కోటయ్య, రిజిస్ట్రేషన్ కార్యాలయంలో సబ్ రిజిస్ట్రార్ వరప్రసాదరావు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ శ్రీకృష్ణ, సెబ్ కార్యాలయంలో సీఐ, విద్యా శాఖ కార్యాలయంలో ఎంఈఓ శ్రీనివాసరెడ్డి, వెలుగు కార్యాలయంలో ఏపీఓ మాణిక్యం తిరంగాను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. ఉన్నగురువాయపాలెం పశువైద్యశాలలో డాక్టర్ మంచికల మణిశేఖర్, ఉప్పలపాడు పీహెచ్‌సీలో డాక్టర్ సుగుణకుమార్ జాతీయ జెండా ఎగురవేశారు.

తర్లుపాడు: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ భూలక్ష్మి రామసుబ్బారెడ్డి, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ జయవర్ధన్, పోలీసుస్టేషన్‌లో ఎస్సై వేముల సుధాకర్, ఎమ్మార్సీలో ఎంఈఓ సుజాత జాతీయ జెండాను ఆవిష్కరించారు. తర్లుపాడు జెడ్పీ పాఠశాల విద్యార్థులు 300 అడుగుల జాతీయ పతాకంతో ర్యాలీ నిర్వహించారు.

మార్కాపురం టౌన్: స్థానిక జిల్లా పరిషత్ బాలుర, బాలికోన్నత పాఠశాలలో జాతీయ జెండాను ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు చంద్రశేఖర్‌రెడ్డి, శ్రీదేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. జనసేన కార్యాలయంలో పార్టీ ఇన్‌ఛార్జ్ ఇమ్మడి కాశీనాథ్, బీజేపీ కార్యాలయంలో పీవీ కృష్ణారావు తదితరులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్థానిక ఏబీఎం కాంపౌండ్‌లోని తెలుగు బాపిస్టు టౌన్ చర్చిలో అధ్యక్షుడు దేవరకొండ సామ్యేలు, కార్యదర్శి పులుకూరి జయరావు, పులుకూరి అమృతతేజ్ తిరంగాను ఆవిష్కరించారు.

మాజీ సైనికుల స్థూపం ఆవిష్కరణ

స్థానిక తర్లుపాడు రోడ్డులో మాజీ సైనికుల స్థూపాన్ని మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు ఆవిష్కరించారు. జాతీయ పతాకాన్ని ఎగురవేసి సెల్యూట్ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణ, బీసీ సంక్షేమ సంఘం జాతీయ కార్యదర్శి పీఎల్‌పీ యాదవ్, శేషసాయి, లయోలా చెంచిరెడ్డి, పలువురు మాజీ సైనికులు పాల్గొన్నారు. శ్రీ సాయిబాలాజీ పాఠశాల విద్యార్థులు 120 అడుగుల జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహించారు.

మార్కాపురం రూరల్: స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ చిరంజీవి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బండి లక్ష్మీదేవి కృష్ణారెడ్డి, జెడ్పీటీసీ నారు బాపన్‌రెడ్డి, డీఎల్‌డీఓ సాయికుమార్, ఎంపీడీఓ తోట చందన, రూరల్ పోలీసుస్టేషన్‌లో ఎస్సై వెంకటేశ్వరనాయక్, కొండేపల్లి పశువైద్యశాలలో డాక్టర్ లీనా గ్రేస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ముందుగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

గిద్దలూరు రూరల్: స్వాతంత్య్ర దినోత్సవం గురువారం పట్టణంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలల్లో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ గిద్దలూరు ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీ నాయకుల సమక్షంలో త్రివర్ణ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం కోసం ప్రాణత్యాగాల ఫలితమే స్వాతంత్య్రం లభించిందన్నారు. స్థానిక ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి నగర పంచాయతీ కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో మూడు రంగుల జెండాను ఆవిష్కరించారు. అటవీశాఖ కార్యాలయంలో డిప్యూటీ డైరెక్టర్ వైవీ నరసింహారావు, స్థానిక పోలీసుస్టేషన్‌లో సీఐలు కె.సురేష్, రామకోటయ్యల ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. యాదవ బజారులోని ఎంపీయూపీ స్కూల్ ప్రధానోపాధ్యాయుడు నారాయణ ఆధ్వర్యంలో విద్యార్థులు పట్టణంలోని పలు ప్రధాన వీధుల్లో భారీ జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహించారు. మాజీ సైనికుల సంఘం కార్యాలయంలో మాజీ సైనికులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. విశ్రాంత ఉపాధ్యాయ, ఉద్యోగులల భవనంలో విశ్రాంత ఉద్యోగులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులు స్వాతంత్య్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు వివిధ స్వాతంత్య్ర సమరయోధుల వేషధారణలతో అలరించారు. పట్టణంలోని షాదీఖానలో ముస్లింలు స్వాతంత్య్ర దినోత్సవం నిర్వహించారు. తహసీల్దార్ ఆంజనేయరెడ్డి, నగర పంచాయతీ ఇన్‌చార్జి కమిషనర్ శంకర్‌నాయక్, చైర్మన్ పాముల వెంకటసుబ్బయ్య, జెడ్పీటీసీ బుడత మధుసూదనరావు పాల్గొన్నారు.

కంభం: స్వాతంత్య్ర దినోత్సవం గురువారం మండలంలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ చేగిరెడ్డి తులశమ్మ, తహసీల్దార్ కిరణ్, ఎస్సై పులి రాజేష్, వ్యవసాయాధికారి స్వరూప,ఎంఈఓలు మాల్యాద్రి, శర్వాణిలు వారి కార్యాలయాల్లో జెండా వందనం చేశారు. సర్పంచులు సచివాలయాల్లో స్వాతంత్య్ర దినోత్సవం నిర్వహించి పారిశుద్య కార్మికులను, మాజీ సైనికులను సన్మానించారు. హజరత్ గూడెం సర్పంచ్ మహబూబ్ పీరా గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 60 మంది విద్యార్థులకు మంచినీటి బాటిళ్లు పంపిణీ చేశారు. మాజీ సైనికుల సంఘ కార్యాలయంలో జెండావందనం చేసి వీరనారీమణులకు సన్మానం చేశారు. ఆయా చోట్ల జరిగిన వేడుకల్లో ఎంపీడీఓ మస్తాన్ వలి, సర్పంచులు పల్నాటి బోడయ్య, బత్తుల తిరుపాలమ్మ (రజని), రసూల్, మహబూబ్ పీరా, ఈఓపీఆర్డీ విజయలక్ష్మి, కార్యదర్శులు బ్రహ్మయ్య, సుధాకర్, జ్యోష్యులు, మాజీ సైనికులు గుమ్మల పాండు, జె.నాగిరెడ్డి, కొండయ్య, వేణుగోపాల్, ప్రసాద్ పాల్గొన్నారు.

కొమరోలు: మండలంలో వాడవాడలా స్వాతంత్య్ర దిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రం కొమరోలులోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, గ్రామ సచివాలయాల్లో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి దేశభక్తిని చాటుకున్నారు. ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో ఎంపీపీ కామూరి అమూల్య త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించగా తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ మల్లికార్జుననాయుడు, వెలుగు కార్యాలయం వద్ద ఏపీఎం పాండురంగ ప్రసాద్, పోలీసుస్టేషన్‌లో ఎస్సై మధుసూదన్‌రావు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ నంద్యాల శ్రీనివాసులు, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు అశ్వనీకుమార్ జెండాను ఎగురవేశారు. అనంతరం వివిధ పాఠశాలల్లో దేశభక్తికి సంబంధించిన సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

రాచర్ల: మండలంలోని స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో, గ్రామ సచివాలయాల్లో మూడురంగుల జాతీయ జెండాను ఎగరవేశారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ షేక్ ఖాశింబీ, తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ ఎం.భారతీబాయ్, ఎంఈవో కార్యాలయంలో ఎంఈవో గిరిధర్‌శర్మ, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై ఇమ్మానియేలు, అనుమలవీడు బాలుర వసతి గృహంలో వార్డెన్ ఎస్.మురళి, రాచర్ల సచివాలయంలో రాచర్ల సర్పంచ్ సగినాల రాయలమ్మ చేతులు మీదుగా మూడు రంగుల జాతీయ జెండాను ఎగరవేశారు. రాచర్ల స్పందన స్కూల్ విద్యార్థులు దేశభక్తి గీతాలకు డ్యాన్స్‌లు చేశారు. వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలకు పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ పేర్ల సుధీర్‌కుమార్‌రెడ్డి చేతులు మీదుగా బహుమతులు పంపిణీచేశారు.

బేస్తవారిపేట: మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో గురువారం స్వాతంత్య్ర దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో జెడ్పీటీసీ బీవీ రాజయ్య, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ షేక్ పర్వీన్, మాజీ సైనికుల సంక్షేమ సంఘ కార్యాలయంలో ఆ సంఘం మండల అధ్యక్షుడు బొల్లా బాలిరెడ్డి, జిల్లా నాయకుడు పి. వెంకటరాజు, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై నరసింహారావు, విద్యుత్ శాఖ కార్యాలయంలో ఏఈ సన్యాసిరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. జెడ్పీ బాలికల హైస్కూల్లో వైఎస్సార్ సీపీ నాయకుడు టీఎస్‌పీ శర్మ పదో తరగతిలో ప్రతిభ కనపరిచిన విద్యార్థినులకు నగదు ప్రోత్సహకాలు అందచేశారు.

అర్థవీడు (బేస్తవారిపేట): మండలంలో గురువారం స్వాతంత్య్ర దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. తహసీల్దార్ కార్యాలయం, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ మేడూరి వెంకట్రావ్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై ఎం.అనిత, అంకభూపాలెం, పాపినేనిపల్లె హైస్కూల్లో సర్పంచ్ పుల్లారావు, అర్థవీడు బీసీ హాస్టల్లో వార్డెన్ ప్రసాద్, కేజీబీవీలో ప్రిన్సిపాల్ మాలతి, గురుకుల పాఠశాలలో బండి బలరామిరెడ్డిలు జెండాను ఆవిష్కరించారు. ఇన్‌చార్జి ఎంపీడీఓ సాంబశివరావు, ఇన్‌చార్జి తహసీల్దార్ వెంకటేశ్వర్లు, హెచ్‌ఎంలు పాల్గొన్నారు.


300 అడుగుల జాతీయ పతాకంతో తర్లుపాడు జెడ్పీ విద్యార్థులు


పొదిలిలో జెండా వందనం చేస్తున్న సీఐ, ఎస్సై


పొదిలి మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో స్వాతంత్య్ర వేడుకల్లో అధికారులు


ఉప్పలపాడు పీహెచ్‌సీలో జెండా ఎగురవేస్తున్న డాక్టర్ సుగుణకుమార్


మాజీ సైనికుల స్థూపం ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు


మార్కాపురం జెడ్పీ హైస్కూల్లో జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కందుల


కమలా కాన్వెంట్ స్కూల్లో ఆకట్టుకున్న విద్యార్థుల ప్రదర్శన


అర్థవీడు: జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ వెంకట్రావ్


బేస్తవారిపేట: జెండా ఆవిష్కరిస్తున్న బాలిరెడ్డి


భరతమాత వేషధారణలో కంభం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని


తర్లుపాడులో జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ భూలక్ష్మి, అధికారులు